గోలకొండ పత్రిక

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపబడును.

REGISTERED No. N. 45 హైద్రాబాదు—దక్కన్. REGISTERED No. M 2135

సం. టసు ౨ } ప్రభవ సంవత్సర శ్రావణ శు॥ ౫ శనివారము. (౬ ఆగష్టు ౧౯౨౭) { సంచిక ౬౨

వలసబోయిన ఆంధ్రులు

నాగపురం, పూనా ఆంధ్రులు

(మద్దూరి అన్నపూర్ణయ్య, కార్యదర్శి, ఆంధ్ర మహాసభా స్థాయిసంఘము)

౨

బొంబాయి ఆంధ్రులు ప్రజాహిత జీవితములో ప్రముఖస్థానము వహించి యెట్లు ఆంధ్ర ప్రతిభను ప్రకాశింప జేయుచున్నారో వెనుకటి వ్యాసమున వ్రాసియుంటిని. బొంబాయినుండి నాగపురము జేరితిని. నాగపురములో కూడ కొన్ని వేలమంది ఆంధ్రులు కలరు. నాగపురములో సీతాబాల్డీ దంతోలీయను రెండు పేటలలోను నివసించుచున్నవారు చాలమంది ఆంధ్రులే!

ఆంధ్రప్రముఖులు

అచ్చటకూడ పైకివచ్చిన ఆంధ్రులుగలరు. నాగపురమున మ్యునిసిపలు సంఘాధ్యక్షులగు ధవాని గంగాధర నియోగిగారు ఆంధ్ర నియోగి బ్రాహ్మణులు. వీరి యింటిపేరు మాచిరాజువారు. వీరు అనేక సంవత్సరములలో ఒకరేమియు తమ వకీలు వృత్తినికూడ త్యజించి పనిచేసినవారు. సంఘ సంస్కారప్రియులు. వీరిభార్య మహారాష్ట్ర యువతి యం. బి బి యస్ పరీక్షయందు ఉత్తీర్ణురాలైన విద్యావతి. ఇక మధ్యరాష్ట్ర ప్రధాన మంత్రులగు శ్రీ యాన్నగంటి రాఘవేంద్ర రావుగారు ఆంధ్రులని వేరుగ వ్రాయ నక్కరలేదు. నాగపురమునకు సమీపమునయున్న కాంప్టీలో కూడ అనేకమంది ఆంధ్రులు కలరు. కాంప్టీ సమీపమునయున్న కన్హాన్ గ్రామమునయున్న శ్రీ డి లక్ష్మీనారాయణగారు ఆంధ్ర లోకమునకు పరిచితులే. ఈయన మేంగనీసు గనుల వ్యాపారమునందు విశేష ధనార్జనము చేసి కోటీశ్వరుడైన సంగతి లోకవిదితము. ఈయన ఆంధ్ర విశ్వవిద్యాలయమునకు లక్ష రూప్యముల విలువగల గ్రంథముల నర్పించిన సంగతికూడ ఆంధ్రలోకమున కెరుకయే.

సంఘ జీవనము

ఇచ్చట వ్యక్తిగతముగా ఆంధ్రులు ప్రముఖులైనను [illegible] ఆంధ్రులకు సంఘజీవనము లేదనియే చెప్పవలెను. ఇచ్చట నొక ఆంధ్ర, తమిళ, బాలికా పాఠశాలయు, ఆంధ్ర గ్రంథాలయము కలవు. సుమారు ౫౦ మంది తెలుగు బాలికలు చదువుకొనుచున్నారు. బొంబాయిలోవలె నిచ్చటకూడ బాలికలకు తెలుగు చెప్పించుటచే ఆంధ్రభాష నశించుట కవకాశము లేదని చెప్పవచ్చును. పాఠశాల కమిటీకి రావు బహద్దరు డి లక్ష్మీనారాయణగారు అధ్యక్షులు. శ్రీయుత డి నాగలింగం గారు కార్యదర్శి. నాగలింగంగారు యీ పాఠశాలాభివృద్ధికి సల్పుచున్న కృషి ప్రశంసనీయము. గ్రంథాలయము మాత్రము అభివృద్ధికరము గాదు. దీని కార్యదర్శియగు శ్రీయుత భుజంగరావుగారును, సహాయకార్యదర్శి మసునూరి కొండల రావుగారు అను యువకులును యీ గ్రంథాలయము నభివృద్ధి చేయుటకు పాటుపడుచున్నారు. కాని అచ్చటి ఆంధ్ర సోదరు లీసంస్థను ఉచితరీతిని పోషించి అభివృద్ధి చేయకపోవుట శోచనీయము. స్వల్ప జీతములకొరకు పాప మెందరో ఆంధ్ర యువకు లచట పనిచేయుచుండుట చాల విచారకరము. ఆంధ్ర దేశమున వారికి జీవనోపాయము గనుపడనందున వారంత దూరమునకేగి యెట్లో కాలము గడుపుచున్నారు. అచ్చటి పెద్దలవలన వారికి విశేష ప్రోత్సాహము లభించుచున్నట్లు తోపదు.

దుర్గాశంకర్ గారి సేవ

అచ్చట మాచిరాజు దుర్గాశంకర గారను నొక ఆంధ్ర సోదరుడు కలడు. వలసపోయిన ఆంధ్ర సోదరులు మాతృభాషను ఆంధ్రదేశమునకు ఎట్లు సేవచేయ నవకాశమున్నదో చూపుటకు వారి జీవితమే ప్రబల నిదర్శనము. గవర్నమెంటు ఉద్యోగమునుండి విశ్రాంతి తీసికొని పెన్షను పుచ్చుకొనుచు యీ వృద్ధాప్యమున నాయన ఆంధ్ర భాషోద్ధరణమునకు చేయుచున్న కృషి నిరుపమానము. వీరు మహారాష్ట్ర భాషను బాగుగా నేర్చుకొనుటయేగాక తగు పాండిత్యమునుకూడ సంపాదించి ఆభాషలో ఉత్తమ గ్రంథములను తెలుగులోనికి తర్జుమా చేసిరి. సుప్రసిద్ధ మహారాష్ట్ర భాషా వేత్తలును గ్రంథకర్తలునగు శ్రీయుత న. చి. కేల్కారుగారి "మాధవాచార్య విద్యారణ్య" అను నాటకమును ఇంకొక సుప్రసిద్ధ పండితులును, భాషావిశారదులునగు కోల్హట్కరుగారి "శివశీలము" అను నాటకమును వీరు తెనిగించి ఆంధ్రభాష కొనర్చిన సేవ నిరుపమానమని చెప్పగలను. ఆ గ్రంథముల నాకొసంగిరి. వాటిని చదివి నప్పుడు నేనానంద పారవశ్యుడ నైతిని. ఉద్యోగ మూలమునగాని వ్యాపార రీత్యాగాని మాతృభూమియగు ఆంధ్ర దేశమును విడిచి యితర రాష్ట్రముల కేగినప్పుడు వారన్యుల భాషలను నేర్చి ఆయా సారస్వతములలోని ఉత్తమ గ్రంథముల తెలుగు భాషా ప్రపంచమున కర్పించుచో ఆంధ్ర దేశమునకే యెంతో వన్నె దెచ్చిన వారగుదురు. అంతియకాదు వారు తమ మాతృభాషలో వ్రాయబడిన తెలుగు గ్రంథములను తాము వలసబోయిన రాష్ట్ర భాషలలోనికి మార్చిన యెడల ఆంధ్ర ప్రతిభ, ఆంధ్ర తేజము అన్య రాష్ట్రీయులకు గోచరింప గలదు. దుర్గాశంకర్ గారి పై రెండు గ్రంథములును, రాజమహేంద్రవరములో శ్రీయుతులు శ్రీపాద కామేశ్వరరావు, చెరుకువాడ వెంకట్రామయ్య గార్లచే నడుపబడుచున్న అభినవాంధ్ర గ్రంథమాల వారిచే ప్రకటింపబడెనని చెప్పుటకు సంతసమగుచున్నది.

చాందా, సిరివంచ తాలూకాలు

మధ్య రాష్ట్రములలో ఒక్క నాగపురము, కాంప్టీ ప్రాంతము లందేగాక చాందా, సిరివంచ తాలూకాలలో పెక్కుమంది ఆంధ్రులు గలరు. ఈ తాలూకాలలో కొన్ని భాగములు ఆంధ్ర రాష్ట్రములో చేర్పవలెనను వాదముకూడ కలదు. అనగా ఆంధ్రుల సంఖ్య అంతయున్నదన్నమాట. ఈ వాదాన్ని బాగా ఆలోచించి ఆ తాలూకాలకేగి అచ్చటి ప్రజల పరిస్థితులు గ్రహించి యీ విషయమును [illegible]ంచు బాధ్యతను ఆంధ్ర మహాసభా స్థాయి[illegible]వారు పూనుకొనవలసి యుందురు.

"ఆంధ్రులంటే తెలుగువారా?"

ఒక్కమాటతో నాగపురం ఆంధ్రుల విషయమును ముగించుచున్నాను. అచ్చట చాలమంది తెలు[illegible]కి తెలుగు మాటయే తెలియదు. కాని వారు తెలుగువారమని భావించుచున్నారు. కొందరు తెలుగు మాట్లాడ నెరిగినవారు సైతము "ఆంధ్ర"


శేద్దము నెరిగిరు ఒక పెద్ద మనిషి నన్ను "మీరే ప్రాంతమువారు" అని ఇంగ్లీషులో అడిగెను "నేను ఆంధ్రుడను" అని అరిగి యింగ్లీషులో జవాబు చెప్పితిని అంతట కొంతసేపు మేము ఇంగ్లీషులోనే మాట్లాడుకొంటిమి మరువారా తిరిగి ఆపెద్దమనిషియు నేనును కలసికొని ఇంగ్లీషులో మాటాడుచుండగా వేరొక ఆంధ్ర పెద్దమనిషి వచ్చి "ఏమిరా తెలుగువారు ఒకరితోనొకరు ఇంగ్లీషులో మాట్లాడుకొనుచున్నారేల" యని ఆశ్చర్యముతో ప్రశ్నించెను ఇదేమయ్యా, మీరు తెలుగువారని నిన్నటినుండి నాతో నేల చెప్పలేదు" అని ఆపెద్దమనిషి నన్నడిగితే "మీరు తెలుగువారని నాకేమి తెలియును, మీరందరు ఆడుగ ఆంధ్రులమని మీరు సెలవిచ్చితిరా" యని ఆశ్చర్యముతో జవాబిచ్చిరి పాపము ఆయనగారు ఆంధ్రులే తెలుగువారని తెలియదు. పిమ్మట యిద్దరమును తెలుగులోనే మాట్లాడుకొనవచ్చితిమి

పూనా ఆంధ్రులు

ఇక పూనా ఆంధ్రులగూర్చి యించుక తెల్పెదను నేనచ్చట చాలసేపు ఉండుటకు అవకాశము లేకపోయెను. ఆంధ్రుల పరిస్థితులు విశేషముగా తెలిసికొనుటకు అవకాశము చిక్కలేదు అయినను పూనా మ్యునిసిపలు ఛైర్మన్ డాక్టరు ఆర్ కె నాయుడుగారిని, తెలుగు సమ్మేళన కార్యదక్షులగు రాయబహద్దరు బుర్రయ్య జల్లయ్య లక్కాగారిని, తెలుగు సమ్మేళన కార్యదర్శి డాక్టరు చిన్ చిన్ కర్ గారిని కలిసికొంటిని మ్యునిసిపలు ఛైర్మన్ గారు తెలుగువారు తెలుగు సమ్మేళన మచ్చట సరిగాముగానే యున్నట్టుల వింటిని అచ్చట నొక తెలుగు ఎలిమెంటరీ పాఠశాల మ్యునిసిపాలిటీవారిచే నడుపబడుచున్నది కాని అది అంత జయప్రదముగా లేదని నాయుడుగారు సెలవిచ్చిరి ఈ తెలుగు పాఠశాలలు జయప్రదముగా కొనసాగుటకు కొన్ని చిక్కులున్నవి స్థిరపడియున్న ఆంధ్రులు ప్రజా జాతీయ జీవితమునందును ఉద్యోగ శాఖలయందును మహారాష్ట్రులతోపాటు తులతూగవలెనన్న మహారాష్ట్ర భాషయందును ఆంగ్లభాషయందును ప్రావీణ్యము సంపాదింపక తప్పదు అందుచే యీ ఎలిమెంటరీ పాఠశాలలలో అన్ని విషయములు తెలుగున బోధించి సరిపోరు ఆంధ్రత్వమును నిలుపవలెనన్న తెలుగు మాతృభాష గాన దానిని వేరే బోధించుచు ఇతర విషయములను మాత్రము మహారాష్ట్రముగా బోధించవలె యనుసమస్య యింకను తేలవలసియున్నది రెండవ కష్టమేమనగ అచ్చట తెలుగు ఉపాధ్యాయులు సరియైనవారు లభించుట కష్టము మ్యునిసిపాలిటి వారిచ్చు స్వల్పజీతానికి ఆంధ్రదేశము నుండి వచ్చి పనిచేయుట కష్టమనియు, ఆంధ్రదేశములోని యేసంఘమైనా యిచ్చటి తెలుగు సమ్మేళనము వారితో సంప్రదించి ప్రవేటు సంస్థలద్వారా యీకష్టమును తొలగించిన బాగుండుననియు చైర్మన్ గారు చెప్పిరి సమ్మేళన కార్యదర్శులగు డాక్టరు చిన్ చిన్ కర్ గారును, ఎల్ ఎస్ పాతూరుగారును తెలుగు సాహిత్యాభివృద్ధికి విశేషముగా తోడ్పడుచున్న సంగతి మాత్రము ప్రశంసాపాత్రము

సాయిసంఘమువారి కర్తవ్యము

మొత్తముమీద యీ పర్యటనమున నాయనుభవమునుబట్టి ఆంధ్రు లెచ్చటకేగినను ఆంధ్రమాత యొక్క కీర్తిని పెంపొందింప గలరనియు ఏ విషయమునందును వెనుకబడరనియు తోచినది ఆంధ్రదేశముగుండా వలసబోయిన వారికిని ప్రస్తుతము ఏవిధమైన సంబంధము లేకపోవుట విచారకరమనియు, సంబంధము స్థాపించి ఆంధ్ర సమ్మేళనమున కెక్కడను సావకాశము ఏర్పడవలెనని నాయభిప్రాయము వలస బోయిన ఆంధ్రులలో ఆంధ్ర భాషా ప్రచారము విరివిగా జరుగవలసిన ఆవశ్యకత యెంతేని గలదు ఆంధ్రభాష యెడల వారికి కలుగుచున్న అభిమానోత్సాహములకు ఆంధ్రదేశమునుండి వారికి కొంత సహాయము వచ్చెనో చాల లాభముండును ముఖ్యముగా అచ్చటకు ఆంధ్రభాషను బోధించు ప్రచారకులు పోవలెను. ఈ పనియంతయు సాయిసంఘమువారు చేయవలసి యుండును. సాయిసంఘము బలపరచిన గాని ప్రయోజనకరము లేదు సాయిసంఘపు మూలధనమునుండి దమ్మిడీ తీయుటకు వీలులేదు తీయుటకూడ మంచిది కాదు ఈ సంవత్సరము జరుగుచున్న ఆంధ్రోద్యమ ప్రచారమంత సాయి సంఘాధ్యక్షులగు శ్రీరాజా వెంకటాద్రి అప్పారావు బహద్దరు, వుయ్యూరు జమీందారు గారి ఔదార్యము, కార్యదీక్ష వలననే శ్రీవారే సాయిసంఘమును యెక్కడను బలపరచి కట్టుదిట్టములు గావించి, కనీసము ౧౦ వేల రూప్యములతో నీపనిని జరుపుట యుక్తము సాయిసంఘము వారియెడ నాఅనుకీములను, అభిప్రాయములను చెప్పెదను శ్రీరాజా వారి అభిమాన సహాయములతోను సభ్యుల కృషివల్లను, సభ్యేతరులగు అభిమానుల సహాయ ప్రోత్సాహముల వల్లను సాయిసంఘము కృషిజరుప గలదని ఆశించుచున్నాను



ఎలిఫెంట్ వర్జీనియా సిగరెట్లు

కొఱకు

మీ పొగాకు వర్తకుని ఎల్లప్పుడు విచారించుడు

— ౦ —

మెసర్సు థామస్ బేరు అండు సన్సు
(ఇండియా) లిమిటెడ్
వారిచే తయారు చేయబడినవి.

౧౦ సిగరెట్ల డబ్బా ౧కి కల్దారు రెండణాలు

మీసొమ్మున కమితమగు విలువ లభించును.

రంగీలా రసూల్

(ఉమర్ అలీషా కవిగారు)

దీనిని గూర్చి యావద్భారత మహమ్మదీయ ప్రపంచ మట్టుడికి పోవుచున్నట్టుడికి పోవుచున్నది. మహమ్మదీయేతర పత్రికలు వ్రాయుచున్నవి. నిజమే ఇందు హిందువులు బాధ్యులు కాకపోవుట చాల శోచనీయము. మహమ్మద్ 'రసూల్' వారెల్లరకు పరమపూజ్యులు మతప్రవక్తలయిన వెవ్వరికి యీర్ష్య యుండను ఉండకూడదు. ప్రవక్తలీశ్వర సందేశహరులు. వారెప్పుడు పవిత్రులును పరమపావనులును లోక కల్యాణమునకై తమ జీవిత సర్వస్వమును ధారబోయువారుగను నుందురు. వారియెడ యీర్ష్య అనుచితము. ఈర్ష్య మానవస్వభావములలో జాల నికృష్టమైనది. రోతపుట్టించునది. ఈభావము సామాన్యమానవులలో నైతేను కలవరము పుట్టించు విషయ మాయుక్తమైనది. అది యెప్పుడో గతె పందల యేండ్లకు పూర్వము దేశాంతర మతప్రచారక మహాప్రవక్త మహమ్మద్ 'రసూల్' వారిపై ప్రయోగించుట చాల అనుచితము అసందర్భము. ఇట్టిపని యెవడు యేమనోద్దేశముతో వ్రాసెనో కానిపని నాచరించినను గర్హ్యమైనదే నింద్యమైనదే. అట్టి పరిస్థితుల సంఘమున బోధనాదిసమస్యలు తత్ఫలముగా వచ్చు విపత్తులె ఆయుద్యమపు మూలకారణము పెంచి ముదలంట బెట్టేకి చేయుటవిధి, అట్టి విధ్యుక్త ధర్మము నుపేక్షచేసిన నది మతవిపరీతముల కొన్నదమగు అనేక వైషమ్యముల కాకరమై పెక్కుడుముల కలిగించి సంఘసంక్షోభితమును సంక్షోభమును సంభవములగు నటు నిర్విసివాదము నిస్సంశయము ఇట్టి అనన్య సామాన్యమైన విప్లవముల యందు ప్రభుత్వము చీల్చి (Divide and rule) రాజ్యము చేయున

'రసూల్' ఖురానువంటి శ్రుతి సందేశమును ప్రజలకు గొనివచ్చి బనించు ప్రవక్త, మతాచార్యుడు మహమ్మదు బోలి 'రంగీలా' విటుడు (లంపటుడు) అను శీర్షికతో వ్యాఖ్యమ వ్రాసిన కరపత్రములు ప్రచురించుటను యెవరూచి మిన్నకుందుటకు మహమ్మదీయుడు, సాహసించునకు అట్టి అధమాధముడుఇస్లాము లోనుండనెపటి అంశమొక్కటి కానేరదు. ఈసంగతి ఈ మునల్మానుల ప్రతిరోమ కూపమును న్యాగ్రహమున భాంగిపోదలకపోవు. ఈయుద్యమున నమ్మద్భారతజీవ (హిందూ) భారతీయ సోదరులును సానుభూతి జూపెదరనుట నిర్వివాదము నిస్సంశయము. అట్టులే మహమ్మదలి వంటి జాతీయ నాయకులు అనేక పూర్వపురాతీత హృదయాంత రంగుడై "కొఫరులు" యెల్లవారిని సమానాము మిత్ర దూషించుట చాల పాపాము ఇస్లాము మతము జ్ఞ నీయదు. కాఫర్ (కపటి) ను గూడి కోపదమునకు ఇస్లాముమత మంగీకరించదు. హిందూ మహమ్మదీయులకు కల్పాంతము వరకు కలియక యుండరని మోహమనవారు బోర్పుము చెప్పుట సాహసము. [illegible] ప్రవర్తించుచున్న జక్కెను [illegible] గ్రెసుకు [illegible] సహపాయాం [illegible] [illegible]

మహమ్మదలీ మహాశయుని యెటువంటి మహాత్ముని ఆశయసిద్ధి కల్పించుటకు ప్రేరణగా నిలిచి తుదకు ఆఖరికి కాంగ్రెసునుండి వచ్చిన కలిసిపోలేదా, ఖిలాఫతుమ సమస్య అట్టిదే యున్న కాంగ్రెసు ఆదేశించి యున్నవేడి మహమ్మదలీ మోహాని అటునగులరా. నేడే దేశ భావ ఇరలందరుప్రథం కొంచెపువాది తెగనాడినవని యెరిగి ఆ దే భారతీయులతో చేతులు కలుపుదురు. అది మానవాత్మ సర్వస్వము నేడు సాధన మస్తకము అను పరిగణను పదవి పదవు పద్యము చెప్పు ఎట్టనిపూలు ప్రాయముగా నుండిన విత్రయోయ ఇక్కే మానవ హృదయములను క్షణము మాలుయండుదు భావము లుగూడ మారి ప్రేమ ప్రాతేయములై దేశ కల్యాణము నకు తోడ్పడును. ఈ వైషమ్యములు నైపమ్యములు గావు. మహమ్మదీయ దండయాత్రలు భారతీయులపై సాగించిన మహమ్మద్ గజని యున్నను వారిపగల అనుయాయి అంత్యార్యగతిని శ్రద్ధ భారతీయులకు [illegible] నది సాదు శ్రీవైష్ణవ గోవధా విధానమునె నిషేధము విడుచుడు సమము కృపాణమునుండి కృపారసము నరించిన దా యనునట్లు అత్యోన్య వైవాహికములచే దేశము మిక్కిలి శోభాయమానమై పాలు పానదిరి యేడయిను కోదనలేము. లేకని స్వస్తి చెప్పలేము మానవులు సర్వజ్ఞులు కారు. నేను ఏంగుచుంగుల తోడాపరించి రంగీలారసూల్ విషవార్థి జాతీయ సౌధముల పదములనులకు ఏడి నర్త బాగుశాన చున్నది. ఇది చల్లగ ప్రవేశించి శరణార్థియై చరణ సరోరుహంబులు జోతలు సలిపినను దీని పర్యవసాన ముగులకు నిరీక్షించిరి జాతీయతా సౌధనిర్మాల కారణమై సాగర గర్భమునకీడ్చి పంటిశ్రితాటెగా పరిణమించును. ఒక్కడిక్కలో రాంచెల మందిని కళాకలించిన దనిని నదికేవలమూ భాసమాత్రమైన బీజాస కారు. చాల భీకషికల యందలి లోపములు స్వర్గ ఖండములు వంటివిగావు. మంత్రి యుగంధరుని చేతుపులేని అవలీల నుండని ఉదకదమన్న కూటకుండ కొన్నమునకు గురిచేసినవాడు రాజకీయములు ఉపన్యాసపు మయుయు దాటనవెనుక సత్యాగ్రహ స్వరూపములు దాల్చును. ఈసత్యాగ్రహములు కృపాణముల పైకిపోయి వీరస్వరూపమును దాల్చి సహ్యా రాగములందలి రక్తాపు తేజము వసుంధర పెదిగు నవి నసంతమై సమయాంగన శర్వరీత మోవిలీనమైన ముసుకు కప్పుకొను నాకు విశ్రమముమ గలిగిపకపోగ ఆంధ్ర సదయమే నేడు సనక సంధిల్లిన ఆ రాంకెకక నాకెక్కి చేటె విని సూచించు మనవారు పక్షుల పెరిగిన బిజాలు పడ యుచున్నారు. ఇది తమస్సుయొక్క ప్రభావము. దినాంతమునకు వెరచి గూళ్లకు జేరు పక్షులు తిమిరము ఉచ్ఛస్వరములచే మూలిగి యనలి తమ జాతీరీతులు ప్రకటించి ఆరిగి ఆనుకాలము వచ్చినంతవరకు పడి నిద్రపోవునట్లు నేను తన్ము వృద్ధి సాధుభటనముల ప్రకటన లన్నియు పై యామిని మహాంధకార బంధురమైన వైషమ్యతూపాంతరమునకు దీసుకొని పోవునవియేగాని యెనుగుజానము ప్రేమ అనుసాధకమైన శ్రేయము, ఆత్మ సమర్పణము, సౌభ్రాతృత్వము, దేశ దౌర్భాగ్య నివారకమైన ఋజుభావము, శాంతి లేమి మమ్ము వెతకిని లేదు. ఇది వెంటనే పత్యజించి ప్రేమార్ణవమున మునింగి —

కలిసిపోదాముక్షీర శర్కరవలెను
కలిసిపోదాము పూలు తావులు విధాన
తనమువల్పానదలో నిరిబి తాలుపునను
పదముతో [illegible] పెద్ధువతి [illegible]
[illegible] తోవ [illegible]
[illegible]

(పోతర గిరమ్మ)

ఏల్ప్రాతలు కావరు పాడెదము అచరింపవు మహమ్మదలీ ఆరసి తీర్మానమువాడు ఆసేతు శీతాచల పర్యంతమే కోశ్చంచలయుగ పాడిన అవాణి నేడు రంగీలా రసూలు ప్రయోగ ముక్కంఠకకోనివో చాల సాగ మునుగుచుండెడిది. కానినేడట్టి భాగ్యము పట్టినదిము లేదు.

"రసూల్" అను వస్తువు నిర్దోషియగు ఖురాను శాసింపు పాటుపై చెడ్డలు వేయుట చాల దొడ్డతైను.

శ్లో॥ పరస్వభావ కర్మాణి నప్రశంసయే న్నగర్హయేత్ విశ్వమేకాత్మకంపశ్యత్ ప్రకృత్యా పురుషేణచ

అం వేదములు శాసింపుచుండ తద్విపరీతముగా అన్యమతములకు తత్ప్రవక్తలను దూషించుట సాహసము గాదా ఓ భ్రాతలారా! రాజపాల్ శ్రుగతప్పునై మారన వీలులేదు.

జాతకములు

పండిత జ్యోతిష వి ఆర్ శర్మ

702 సోమసుందరం వీధి, సికింద్రాబాదు

పుట్టినస్థలము, జననకాలము, తిథి వివరము వ్రాసి పంపినను ఒకసంవత్సరమునకు విదశా ఫలములు, ఒక మహాదశలో ముఖ్యాంశములు, కళత్ర సంతాన భావములు వ్రాయుటకు రు 3-0 కంపిరి జాతకం లేని వారు వచ్చి చూట్టాడ వలెను రు 4—0—0 కంపిని

ఒక మహాదశ విదశలు 25—0—0 „

కిరాయకివ్వబడును

ఇంపిరియల్ పోస్టు ఆఫీసు లేనలో నున్న "ఎ" (A) నంబరు గల గృహము అద్దెకివ్వబడును. పెద్ద కుటుంబముల వారికి తగినది. వివరములకు రెడ్డిబోర్డింగు సెక్రెటరీకి వ్రాసికొనుడు

అద్భుతమైన జర్మనీ ఎలక్ట్రిక్ దీపము

దీనిని మేజపైనను, గోడలోన, పెట్టవచ్చును. రాత్రిలో పడకనుండి యీ దారము (Wire) యొక్క సహాయముచే వెలిగించుకొనను, నిలుపుటకును, వసతియుండు. గాలికి [illegible] దీపము పండుగ దినములలో దీనిని వెలిగించుట చేయుట అవిష్కరము [illegible]

బ్యాటరీతో సైతం ధర రు 4—8—0 తపాలు ఖర్చు రు 0—12—0

కె. [illegible] వాచ్ కంపెనీ,
[illegible], మద్రాసు.

"కాఫీ" స్థానము

మనము త్రాగుకాఫీ విత్తులు ప్రపంచములో నవేక స్థలములందు పండింపబడుచున్నవి కాని ఈ కృషికి ప్రాముఖ్యత నొందిన దేశము దక్షిణ అమెరికా ఖండము అందు "బ్రెజిల్" అను భాగము ముఖ్యమైనది. ఈ బ్రెజీలు దక్షిణ అమెరికా ఖండములో సర్వభాగమై యున్నది. ఈ దేశమునకు కాఫీ విత్తనములు మొట్టమొదట యూరోపు ఖండమునుండి క్రీ శ ౧౭౨౭ వ సంవత్సరములో తేబడెను. కాని దీనితత్త్వము, దీనియొక్క [illegible] కనిపెట్టబడి దీని విశేషముగ కృషి ౧౭౭౪ వ సంవత్సరమునుండి వృద్ధి పొందినదికాదు.

నేటికాలమందు హిందూస్థానమునందు ఈ విదేశాచారముల కలిమి [illegible] పలువారు గ్రామము లందు సహితము ప్రాకి [illegible] విద్యార్థులు మొదలగు వారి యొక్క నాగరికతా చిహ్నమై యున్నది. [illegible] మనము మంచిది [illegible] మనకీ నూతనాచారము తగిలినది! కాని యీ పానవిశేషము క్రీ శ ౧౯౨౦ [illegible] ౧౯౨౦ లో ప్రపంచమంతటను ౨౫౧ లక్షల బస్తాలకన్న హెచ్చుగా [illegible] అందు సగము పట బ్రెజీలులోనే పండెను. అట్టి కాఫీ క్రీ శ ౧౯౨౦ వ సంవత్సరములో ప్రపంచమంతటను ౧ కోటి ౭౦ లక్షల బస్తాల పంటయయ్యెను. అపైకి ౧ కోటి ౩౦ లక్షల బస్తాల విత్తనములు బ్రెజీలులో మాత్రమే పండింపబడెను.

ఈ బ్రెజీలులో [illegible] సేద్యకులు కోటీశ్వరులై యున్నారు. ఒకడే దేశమునకు వలసవచ్చి యొక్క కాపైన లేనివాడై యీ కృషివలన నేను ౧ కోటి ౩౦ లక్షల కాఫీచెట్లను పెంచుచున్నాడు. వీని వలన [illegible] సాధారణముగా ప్రతి సంవత్సరము ౧౨ వేల టన్నుల కాఫీ విత్తులు పండుచున్నవి. ఈ దేశమందు కాఫీ చెట్లను మనము మామిడి చెట్లను పెంచినట్లు నాలుగు వైపుల సమానముగా సందు విడిచినాటి పెంచుదురు. ఎక్కడ చూచినను వేలకొలది కూలీలు నిశ్చలులై కొక్కి యీ విత్తుల తెంచుదురు [illegible] ఆరపోయుటకై [illegible] మంటలతో నునుపుగా సిద్ధముచేసి యుంచుదురు. దానిపై వీని నారపోయుదురు.

ఈ దేశమున కాఫీ కొఱకై ౧౫౦ కోట్ల రూపాయిల పైగా ఖర్చుపెట్టి యున్నారు. ప్రతి సంవత్సరము సుమారు ౩౫ కోట్ల రూపాయిల పంట వచ్చును. ఈ దేశపు పంట విశేష భాగము ఉత్తర అమెరికా ఖండమునకు ఎగుమతి చేయబడుచున్నది. ఈ కాఫీ యెగుమతి [illegible] గత సంవత్సరమందీ ప్రకారము జరిగెను.

ఉత్తర అమెరికాకు	౬౨ లక్షల బస్తాలు	
ఫ్రాన్సు దేశమునకు	౧౫ లక్షల	,,
హాలెండునకు	౫ లక్షల బస్తాలు	
జర్మనీకి	౪ లక్షల	,,
ఇంగ్లాండునకు	౧౬ వేల	,,

ఇవిగాక, ఇటలీ, స్వీడను మున్నగు యూరోపు ఖండపు దేశములన్నియు నింతో యెంతో తెప్పించుకొనుచున్నవి.

ఇట్టి బ్రెజీలు దేశములో వైశాల్యమును బట్టి భూమి సారమును బట్టి ౪౦ కోటిజనులు నివసింపవచ్చును. కాని ప్రకృతము అందు పదవ భాగమే అనగా ౪౦ లక్షల జనులు మాత్రమే నివసించుచున్నారు. జపాను దేశము వారిప్పుడిప్పుడు పోవుచున్నారు. వారిప్పుడు ౬౧ వేల వరకున్నారు. [illegible] సంఖ్య తక్కువయగుటచే నీదేశమున కూలీలు దొరకుట లేదు. ఉన్నవారికి తక్కువ కూలీ యియ్యవలసి వచ్చినది. ఈదేశ విషయమై భారతీయులు విశేషముగా పరిచయము గావించుకొనవలయును.

గ్రామఫోను

ధర రు ౧౧—౧౪—౦

పాశ్చాత్యులో వారిచే చిన్న పెట్టె గ్రామఫోను, సులువుగా తీసికొని పోవచ్చును. జహూ ఆదరణీయమైనవి. క్రొత్తరీతిని సామాన్యమైనా నన్ని రాగములను పాడునట్లు తేలికగా కనిపెట్టబడినది. ఒక్కొక్క పెట్టెలో ఉపయోగకరమైన చాలా కాలము వేయతగిన గ్రామఫోను మాదియయునను పనికివచ్చును. ఎలుమగల మెకానిజము గలది. రెస్సు లేదు. [illegible] మెటల్ హారన్ గలిగియుండును. పెద్ద సమావేశమునకయినను చక్కగా పాడి వినిపింపగలదు. ఆధునుగా రంగు వేయబడినది.

ఒక గ్రామఫోను రెండు వైపులుకల రికార్డు ఒక ప్యాకెటు సూదులు—ధర రు ౧౧—౧౪—౦ ట్రాన్స్‌పోర్టు చార్జి, పోస్టేజి మున్నగునవి రెండు వైపులుగల రికార్డులు ఒక్కొక్కటి రు ౧—౭—౦.

ఫ్యాన్సి వాచ్ హౌసు
బి ఎస్ బిల్డింగుస్, జా టౌ మద్రాసు

దర్బార్ రాయల్ సినిమా

రెసిడెన్సి బజారు

శనివారము నుండి శుక్రవారము 12 ఆగస్టు వరకు

"అగ్ని పరీక్ష"

చూపబడును

ఉచితము! ఉచితము!

హైదరాబాదు గడియారము

ప్రస్తుతము వాచీ మార్కెట్టులో నున్న క్రొత్తపోటీల్లో మా యొక్క 1927 మాడల్ ౧౫ క్యారటు బంగారు నెక్కెలు రిస్టువాచీ (స్వీసు మాడల్) కొనువారికి, బలమైన మెకానిజము కలిగిన ఒక సుందరమైన టైముపీసును ఉచితముగా పంపెదము. దీని రిస్టువాచీ వారమునకు ఒక్కసారియైనను కీ ఇచ్చినను తేడా కనబడక [illegible] సరిగా పనిచేయును. 7 సంవత్సరములు గ్యారంటీ చేదేతము అర్డరును పంపుడు.

సరిగా పనిచేయదని యెవ్వరైనా నిరూపిస్తే రు ౧౦౦ బహుమాన మియ్యబడును. రిస్టువాచీ ధర రు ౭—౮—౦

ఫ్యాన్సీవాచ్ హౌసు
పోస్టుబాక్సు నెం మద్రాసు

ఉద్గ్రంథము! తగ్గింపువెల!! మంచిలాభము!!

పూర్వగాథాలహరి

కర్త—వేమూరి శ్రీనివాసరావు (బి ఏ బి ఎల్) గారు

హిందూ పవిత్ర గ్రంథములగు చతుర్వేదములలో, అష్టాదశ పురాణములలో, ఉపనిషదులలో చేరియుండు మహర్షులు, మునులు, రాజులు, ఆచార్యులు, ధర్మప్రవక్తలు, వేదాంతులు, సాధ్వీమణులు మొదలగు నానావిధ స్త్రీ పురుషులనుగూర్చి, సవిస్తరముగను, సులభముగను తెలుపు ప్రమాణకోశము. అకారాదిగ రచింపబడినది. ఒకానొక పురుషునుగూర్చి గాని స్త్రీనిగూర్చి గాని వివిధ పురాణములలో గల భేదము చక్కగ నిరూపింపబడినది. సంస్కృతాంధ్రములందలి అనేక గ్రంథపఠనముచే లభించు జ్ఞానము ఈ యొక్క గ్రంథపఠనముచే లభించగలదు. ఆంధ్ర భాషయందిట్టి పుస్తకమిది యొక్కటియే. స్త్రీలు, పురుషులు, పండితులు పామరులు చదివి యానందించు సులభమైన తెలుగు వచనము గ్రంథాలయము లందుండ తగినది. పెద్ద యాక్టవో ౬౫౦ పుటలు చక్కని క్యాలికో బైండు దీని వెల కర్పూరము రూ॥ ౭—౦ లు. అయినను, నిజాం రాష్ట్రవాసులకు పోస్టేజి ౭—౦ కే యియ్యబడును. చిరునామా—

వి. రామచంద్రరావు
౨-౬౫/౧౬౫ సుల్తానుబజారు హైదరాబాదు (దక్కను).

వివిధ విషయములు

సప్తనదీ వివాహము

శ్రీమతి లక్ష్మీఅమ్మగారు (హిందూ లక్ష్మీ విలాస సభాధ్యక్షురాలు) సప్తనదీ జలమును తీసికొని వచ్చి తిరువళిక్కేణి సముద్రములో గలిపి గత శుక్రవారమునాడు సప్తనదీ వివాహము జరిపిరి

మహమ్మదీయ నాయకుని బెదిరింపు

సమాజమున్కు పరగణా ఆల్ ఇండియా సభాధ్యక్షులగు శ్రీయుత గణేశ సింగు గుప్తగారిని అతీపురగారు మొహరము పండుగను హిందూ ప్రముఖులు లభింపకుండ చేసినయెడల వారిని వధించెదమని బెదరింపుడు లేఖ [illegible] ఉత్తరమున కడుగున రక్తమును చల్లినారు? అట్టి సంతకము జేసి పంపబడినదట

సత్యాగ్రహము

నాగపూరు సంఘాధ్యక్షులగు రూకరు గారును, కార్యదర్శులగు భవానీ గారును తమ ఉద్యోగములకు రాజీనామా లిచ్చిరి సభ్యులకును [illegible] భేదాభిప్రాయములు కల్గుటయే దీనికి కారణము

కలరా

[illegible] సుమారు పదునైదు దినములనుండి మద్రాసులో కలరా వ్యాపించి అనేకులు మరణించిరి ఇప్పుడీ వ్యాధి చాలవరకు తగ్గినది ఆరోగ్యోపన్యాసముల వలన ప్రజలు మిక్కిలి జాగరూకులై ఔషధము సేవించుచున్నారు అమ్మవారు పండుగలు హిందూ మహమ్మదీయులు లేకనే జరుపుచున్నారు

మద్రాసు కాంగ్రెసు

[illegible] భారత జాతీయ మహాసభ ఆహ్వాన సంఘ సభ ఏర్పడిన అధ్యక్షులు [illegible] యస్ ముత్తు [illegible] మొదలి యారుగారు కార్యదర్శులు జార్జి జోసెఫ్ గారు, టి వి ముత్తుకృష్ణయ్య మొదలగువారు

అఖిలభారత కాంగ్రెసు సంఘము

అఖిలభారత కాంగ్రెసు సంఘాధ్యక్షులగు శ్రీమాన్ శ్రీనివాసయ్యంగారు అనారోగ్యముగ నుండుటచేతను, గుజరాతు నందును ఇతర ప్రదేశములందును, వరదలచే గొప్ప కష్టముండి కలుగుటచేతను, [illegible] తేది జరుగవలసిన సభ ఆపుబడినది

కర్మవీరుని ఉగ్రము?

మద్రాసు హిందీ ప్రేమ మండలిలో దయానంద కళాశాల ప్రొఫెసరులగు చాను దేవశాస్త్రిగారు, భారత వర్షమునందు [illegible] హిందీ ప్రచారావశ్యకతను గురించి, దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావుగారి యాజమాన్యముక్రింద నుపన్యసించిరి భారత దేశము కర్మయోగము వీడుటచే అధఃపతిత మయ్యెననియు, పరస్పర ద్వేషములు ప్రబలెననియు, భారతీయులందరును ఏకజాతి గర్వితులమని భావించుటకు [illegible] ఒకే భాష మాట్లాడుటయు ఒక్కటే [illegible] [illegible] యున్నదనియు కనుక హిందీ భాష అత్యావశ్యకము [illegible] [illegible] [illegible] [illegible] [illegible]

ఆంధ్రమహాసభ స్థాయి సంఘము

ఈ సభ యీనెల ౩వ తేదినాడు జరుగును ఆగష్టు [illegible]వ తేదినాడు జరుగునని కార్యదర్శిగారు వ్రాయుచున్నారు

రుమేనియా రాజ్యము

కే కే ఖర్డిరాజుగారి పుత్రులగు కారోల్ గారు తమ రాజ్యమును పొందవలెనని ప్రయత్నించుచున్నారు వీరు రాజ్య మాక్రమించెదరో యేమో యని యున్నది

ఆంధ్రదూతగారు

వీరి గౌరవార్థము చేయబడిన విందు సందర్భమున శ్రీనివాస శాస్త్రిగారి ఆధ్యక్షత క్రింద [illegible] జరిగెను అందు ఆంధ్రదూత మహాశయుడు దక్షిణాఫ్రికా భారతీయులు సేద్యము చేయవలయుననియు పట్టణములలో గుంపులు గుంపులుగ నుండరాదనియు, డర్బనులో భారతీయుల పరిస్థితులు గుర్తరముగ నున్నవనియు, డర్బనులో గృహనిర్మాణము జరుగవలసి యున్నదనియు దెలిపిరి

వరదలు

బరోడా ప్రభుత్వ శాఖలకు సహాయార్థము మరియు యేర్పాట్లు గావించవలెను ప్రజలధిక గతిపాలై యున్నారు పట్టణములో చనిపోయిన జంతువులన్నియు నుండుటచే దుర్గంధము వ్యాపించి యున్నది

కాఠియావారునందు అతివృష్టుల వలన యెన్నియో గ్రామములు ధ్వంసమయినవి మూడు వేల పశువులు గాల్పివేసిరి?

జయపూరు [illegible] పూర్తిగా ఒకవేయి గృహములు నాశనమయినవి నాలుగువేల మంది నిలువ నీడలేక అల్లలాడుచున్నారు అన్ని మార్గములు చెడిపోయినవి

హాంకాంగందు సైనిక శాసనము

హాంకాంగ్ నగరమున సైనిక శాసనము ప్రకటింపబడినది దీనికి కారణము కమ్యూనిస్టుల భయమే

జెనివా నౌకాదళ నిర్ణయసభ

అమెరికా వారి బ్రిటను వారి సూచనలను సమ్మతించలేదు అందుచే సభ భగ్నమయ్యెను అఖిలసభ జరుగును ఆవేదియ తేలుగా చూడవలసి యున్నది

నాగపూరు సత్యాగ్రహము

సత్యాగ్రహము ఆగష్టు [illegible]వ తేదినుండి మరల ఆరంభింపబడినది సుమారు [illegible] మంది వలంటీరులు ఆయుధధారులై యూరేగిరి తిజారేగారు నాయకులుగ నున్నారు

మద్రాసు కాంగ్రెసు అధ్యక్షత

సంయుక్తరాష్ట్ర కాంగ్రెసు సభవారు రాబోవు జాతీయ మహాసభకు డాక్టరు అన్సారీగారి పేరు సూచించిరి

అలీగడ విశ్వవిద్యాలయము

చాన్సెలరగు భూపాలబేగం సాహెబాగారు విశ్వవిద్యాలయ పరిపాలనము బాగులేదని విచారణ సలుపుటకై నొక కమిషను నేర్పాటు చేసిరి

వదంతులు

[illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]

విచిత్ర తటాకము

ట్రాన్సిల్వేనియా నందు లాకుల్ ఉర్సు అను తటాకము గలదు ఇది ప్రపంచములో గొప్ప తటాకమని చెప్పబడుచున్నది దీనియందు [illegible] జలము గలదు పైనతియ్యని పానీయము లుండును [illegible] [illegible] కు [illegible] [illegible] ఈ తటాకము [illegible] అడుగుల లోతులో నున్నది ఈ ప్రదేశము పూర్వకాలమున రోమను సామ్రాజ్యమునందు [illegible] [illegible] [illegible] ఉప్పు గనులుండెను రోమను సామ్రాజ్య విచ్ఛిన్నానంతరము ఆయేర్పాటు [illegible] తొలగిపోయెను [illegible] తటాకముగ మారెను నీళ్లుపైపల వేడిగనుండుటకు కారణము అచట నేడింటి గాలి [illegible] శాస్త్రజ్ఞులనుచున్నారు కొందరు [illegible] వలన జలము [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] కారణమని అనుచున్నారు

తీవ్రమగు పోరాటము

చీనాయందు [illegible] తీవ్రమగు పోరాటము జరుగుచున్నది [illegible] మందికి గాయములు తగిలినవట ఇంకను యోధులు వచ్చుచున్నారు

శ్రీనివాస శాస్త్రిగారు

విశేషము జనరలుగ నున్న శ్రీనివాసశాస్త్రిగారికి [illegible] సంవత్సరమే యుండుటచేత ప్రధాన కార్యస్థానము [illegible] [illegible] మరియు యేర్పాటు జేయలేదు వీరికర్వాత [illegible] సంవత్సరములుందురట

చనిపోయిన స్త్రీకి బ్రతికియున్న బిడ్డ పుట్టుట

ఉత్తర [illegible] లో నొక స్త్రీ వీధిని పోవుచుండగా మోటారు క్రిందబడి మరణించెను ఆమెను వైద్యశాలకు గొనిపోయి శస్త్రచికిత్సచేసి [illegible] మాసముల పిల్లను బయటికి తీసిరి పిల్లగూడ మృతప్రాయయై యుండెను గాని ఊపిరిపోసి ప్రాణము రప్పించిరి పిల్ల క్షేమముగా నున్నది

పొగాకు పంట

నిజాం రాష్ట్రమునందు పొగాకు పంటగూర్చి [illegible] [illegible] [illegible] [illegible] ప్రథమము ఈ సంవత్సరము [illegible] ఎకరములు సేద్యము చేయబడినది [illegible] టన్నుల పొగాకు పండినట్లు అంచనా వేయబడినది మహారాష్ట్ర ప్రాంతమున [illegible] ఎకరములు సేద్యము చేయగా [illegible] టన్నులును, తెలంగాణమునందు [illegible] ఎకరములకు [illegible] టన్నులును, ఫలించినది

గోధుమ పైరు

ఈ సంవత్సరము [illegible] ఎకరములు సేద్యమయినది ఫలితము [illegible] టన్నులు గత సంవత్సరము కన్న సేద్యమెక్కువ చేయబడినను ఫలితమీ సంవత్సరము తగ్గినది దీనికి కారణము వర్షములు లేకుండుట అని సూచింపబడినది మహారాష్ట్రమున [illegible] ఎకరములకు [illegible] టన్నులును, తెలంగాణమునందు [illegible] ఎకరములకు [illegible] టన్నులును, ఫలించినది

గోలకొండ పత్రిక
ప్రభవ నామ సంవత్సర శ్రా॥ ౧౩ శ॥
శనివారము

రాయలు కమిషను రహస్యము

వ్యవసాయ రాయల్ కమిషను గూర్చిన రహస్యమిప్పుడు వెల్లడైనది. దీనిని గూర్చి ప్రాజ్ఞులింతకు మున్నే ప్రశ్నించుచుండిరి. బ్రిటిషు లేబరు పార్టీ కాన్ఫరెన్సు వారు వ్యవసాయ పనిముట్లు భారతదేశమున వ్యాప్తి చేయుటకు సూచించిరి. కాని పూర్వాచార పరాయణులగు భారతీయ రైతులు స్వీకరించరను విషయము వారు మరచినట్లు తోచుచున్నది. రైతుల విషయమై విచారించుటయే లేదు. హెచ్చు వెలలు బెట్టి నూతన పరికరములు గొనజాలరు. ప్రస్తుతము తినుటకు కట్టుకొనుటకు లేక రైతులు ఇబ్బందుల పాలగుచున్నారు. నూతన పనిముట్ల వలన కొంత లాభము లేకపోలేదు. వ్యవసాయాభివృద్ధిగాక పోదు. అయినను మన రైతులకట్టి శాస్త్రజ్ఞాన మెక్కడ? వారు అనుభవము పైననే వ్యవసాయము చేయుదురు. ఈ విషయము నరసు వారికి చెప్పవలసిన విషయమేమియు లేదు. శాస్త్రప్రకారము సేద్యము చేయుటకు వారు నేర్చుకొనవలసి యున్నది. అట్టి పద్ధతులు తెలిసికొనిన పిమ్మటనే వారికి విదేశ పనిముట్ల యొక్క అవసరము కలుగును.

బ్రిటను తన పరికరములు భారతదేశమునందు వ్యాప్తి చేయవలయునన్న భారతీయులకు ఉచితముగ నిచ్చుచుండవలయును. అయినను వారు దీనికి వెనుదీయువారు కారు. పార్లమెంటు వారితర విషయముల యందు శ్రద్ధ జూపినను తమ దేశీయుల పోషణము గూర్చి భారతదేశము విధముగ తమ స్వార్థము గత [illegible] దృష్టితోన వలయునో విచారించుటకును, ఆరీతి అనుభవించుటకును వెనుదీయరు. బ్రిటను వ్యవసాయ పనిముట్లు ఎగుమతి హెచ్చుటకు ఇండియా ప్రభుత్వము వారికి తన పరికరము లొసంగవలయుననియు దానిచే రైతుల పంటలు వృద్ధియగుననియు, అందువలన విక్రయించు [illegible] వ్యాపారమునకు [illegible] (మోకను హాయా [illegible]లు) హెచ్చిన సంవత్సరమునకు ౪౦ కోట్ల ఆదాయమగుననియు దాని వలన కర్మాగారములయందు అవిచ్ఛిన్నముగ పని జరుగుచుండుననియు ఒక లేబరు సభ్యుడు తెలుపుచున్నాడు. ఇవి యన్నియు విచారించుకొనియే వారు కమిషను నేర్పాటు గావించిరి. కమిషను సభ్యులు తప్పక వ్యవసాయాభివృద్ధికి నూతన పరికరములు సూచింపక పోరు. ప్రస్తుతము ఇనుపనాగళ్లు పంపులు ఎంజనులు అవసరమంతగ లేదు. కాని భూమిశిస్తు తగ్గించుటయు నీటి సప్లై చేయుటయు ముఖ్యావసరములై యున్నవి. రైతులకు స్వల్ప వడ్డీకి ఋణము చిక్కవలయును. మూలధనము సులభముగ లభించవలయును. ఇవియే వారు కోరుచున్నారు. కాని ఇనుపనాగళ్లు కాదు. వారి కవసరమగు సంస్కారములు చేసిననే గాని లేనిచో యీ కమిషను వలన ప్రయోజనమేమి? ఇపుడు కమిషను వారి సాక్ష్యము గైకొనుట ముగిసినది. నివేదిక త్వరలో వెలువడగలదు. వారి సూచనలు కా[illegible]మే విదితము చేయగలదు. ఇట్టి స్వార్థముతో కూడికొనిన కమిషనుల వలన లాభముండునా?

కజన్సుగారి సూచన

డాక్టరు కజన్సుగారు హిందూ మహమ్మదీయ కలహములకు కారణము ప్రభుత్వము సాంఘిక విభేదములు పాటించుటయని సూచించుచున్నారు. ఐర్లండు దేశము ఫ్రీస్టేటుగాని పూర్వము మతవిషయములే జాతీయత కాటంకములు కలిగించుచుండెననియు ఫ్రీస్టేటు స్థాపన నాటినుండి అన్నియు సమసిపోయి ఆదేశీయులు విశాలభావములు కలిగియున్నారనియు వాక్రుచ్చిరి. ఉద్యోగములపై వారి వారి ప్రావీణ్యమును బట్టి నియమించుటయే విశాలభావ మనబడును. అట్టి విభేదములు విడనాడిననే భారతదేశమునందు భావికాలములో శాంతి సమకూరునని డాక్టరుగారు సూచించుచున్నారు. ఇండియా ప్రభుత్వము వారు నిజముగ శాంతికాములయిన మతభేదముల గూర్చి పాటించియుండెడి వారు కారు. "విభజించుము పాలింపుము" అను సూత్రమునే వారు ముందిడుకొని యున్నారు. భారతీయ నాయకులు డాక్టరుగారి సూచన గమనించెదరు గాక!

[illegible]

ఈవారమున గుజరాత్ దేశమున అమిత వర్షముచే తీరని కష్టము కలిగినది. నదీనదములు వెల్లువిరిసి పారినవి. మైదానములన్నియు తటాకములయ్యెను. నివాసస్థలములు నిర్జనములయ్యెను. తంతీమార్గములు అయోమార్గములు ధ్వంసమయినవి. హతశేషులకు సహాయము చేయుటకు సకాలమునకు పోవుటకయినను వీలులేదు. అహమదాబాదు, బ్రోచ్, బరోడా మున్నగు పట్టణములయందెన్నియో గృహములు నాశనమయ్యె. ఎందరో ప్రజలు మృతినొందిరి. పశువులు లెక్కింపనలవిగాదు. కరాచీ కాఠియావాడు యందుకూడ అధిక వర్షము వలన నష్టము కలిగినట్లు వార్తలు వచ్చినవి. కృష్ణానది ఆనకట్టుపై ౧౧ అడుగుల యెత్తు ప్రవహించుటచే ఎన్నియో గ్రామములకు నష్టము కలిగినదట. విదేశములయందు చీనా దేశములో నదీప్రవాహముచే కలిగిన మరణములు ఇతర నష్టములు చెప్ప తరముగాదు.

గత సంవత్సరముల యందు భారతవర్షమున వర్షము కురియనందున పంటలు ఫలించలేదు. ప్రజలు తినుటకు ధాన్యము సమృద్ధిగ దొరకనందున అల్లలాడుచుండిరి. ఇప్పుడన్ననో అతివర్షముచే సస్యనాశనమయ్యెను. ఈరెండు విధముల వలన కఱవు సంభవించుచున్నది.

